17-7-2003

**ఎ.పి.(డిఐఆర్‌క్రమం) గస్తీపత్రం నెం.3 (జూలై 17, 2003)**

**రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా**

విదేశీ మారక నియంత్రణ విభాగం

కేంద్ర కార్యాలయం, ముంబయి - 400 001

ఎ.పి(డిఐఆర్ క్రమం)గస్తీ పత్రం నెం.3

విదేశీమారక అధికృత డీలర్లందరికీ

ఆర్యా!

**కరెంటు ఖాతా లావాదేవీలు ఉదారీకరణ**

ఫెమా నియమాలు 2000 (కరెంటు ఖాతా) లోని నియమం 5 షెడ్యూలు III విదేశీమారకం విడుదల పరిమితులను కాలక్రమం లో సవరించడం జరుగుతోందని అధికృత డీలర్ల దృష్టికి తీసుకువస్తున్నాం. ఉదారీకరణలో భాగంగా ప్రస్తుత పరిమితులు దిగువ సూచించిన విధంగా ఉన్నాయి.

| క్ర.సం | షెడ్యూలు3లోని అంశం నెం. | ప్రయోజనం | ప్రస్తుత, పరిమితి యుఎస్ డాలర్ల | ప్రతిపాదిత పరిమితి |
|---|---|---|---|---|
| 1 | 5 | విదేశీ ఉద్యోగం | 5000 | 1,00,000 |
| 2 | 6 | వలస | 5000 | 1,00,000 |
| 3 | 7(ii) | విదేశ సన్నిహిత బంధువుల పోషణ | 5000 | 1,00,000 |
| 4 | 10 | విదేశ విద్య | 30,000 | 1,00,000 |

2. ఆ ప్రకారంగా అధికృత డీలర్లు మొత్తాల చెల్లింపులను ప్రతివర్గానికి ఉండే పరిమితుల ప్రకారం చెల్లించాలి. సహాయ పత్రాలను కోరకుండా స్వయం ప్రకటన ఆధారంగా ఫార్మ్ ఎ -2లో మౌలిక లావాదేవీ వివరాలను దాఖలు చేయించుకోవాలి. దరఖాస్తుదారు చెక్కు లేదా డిడి లేదా తన ఖాతకు డెబిట్ చేయబడెలా అధికృత డీలర్లు గమనించాలి.

**వైద్యచికిత్స**

3. అధికృత డీలర్లందరూ ఎపి. (డిఐఆర్‌క్రమం) గస్తీపత్రం నెం.17 తే.12-9-2002 గమనించాలి. 50వేల యుఎస్ డాలర్లు లేదా దానికి సమాన మొత్తం విదేశాల్లో వైద్యచికిత్స కోసం విడుదల చేయవచ్చు. దీనికి ఆసుపత్రి /డాక్టరు అంచనా అక్కర్లేదు. ప్రస్తుతం భారతదేశ వాసులకు కూడా విదేశాల్లో వైద్యచికిత్స కోసం యుఎస్ డాలర్లు లక్ష లేదా త్సతమాన మారకాన్ని మనదేశంలో /విదేశాల్లో ఉపయోగించేందుకు ఆసుప్రతి / వైద్యుడి అంచనా లేకుండా విడుదల చేయవచ్చని అధికృత డీలర్లు గమనించాలి. ఇతర షరతులన్నీ పై గస్తీ పత్రంలోని పేరా 3లోని అంశాలే వర్తిస్తాయి.

**సంప్రదింపు సేవలు**

4. విదేశాల నుంచి గ్రహించే సంప్రదింపు సేవలకు చెందిన చెల్లింపుల పరిమితిని ప్రస్తుతం ప్రతి ప్రాజెక్టుకు ఉన్న లక్షయుఎస్ డాలర్ల నుంచి మిలియన్ యుఎస్ డాలర్ల కు పెంచారు. ఈ అంశం పై గస్తీ పత్రం లోని షెడ్యూల్ 3లోని అంశం 15లో ఉంది. అధికృత డీలర్లు దరఖాస్తుదారు దాఖలు చేసిన పత్రాలను గమనించి సంతృపిపడి మిలియన్ యుఎస్‌డాలర్లు చెల్లించవచ్చు.

5. ఫెమా నియమాలు 2000 (కరెంట్ ఖాతా లావాదేవీలు)లో జరిగిన అవసరమైన సవరణలను విడిగా ప్రకటించాం.

6. అధికృత డీలర్లు ఈ గస్తీ పత్రంలోని అంశాలను మీ విభాగాల, శాఖవారికి తెలియపరచాలి.

7. ఈ గస్తీ ప్రతంలోని అంశాలు ఫెమా చట్టం 1999 (1999 నాటి 42 చట్టం) లోని సెక్షన్ 10(4), సెక్షన్ 11(1)కి లోబడి జారీ అయ్యాయి.

మీ విధేయులు

**(గ్రేస్ కోషీ)**

చీఫ్ జనరల్ మేనేజర్